# నవభూమి



## తెలంగాణ

అనుబంధం

18 ఫిబ్రవరి,2025 మంగళవారం పేజిలు:4

www.epaper.navabhoomi.in


# కొత్త రేషన్ కార్డులు

## ❑ అధికారులకు సీఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** తెలంగాణలో నూతన రేషన్ కార్డులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాల్సిందే అని సీఎం స్పష్టం చేశారు. కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే దరఖాస్తు చేసిన కుటుంబాలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. కొత్త కార్డులకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి... ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో లేని జిల్లాల్లో వెంటనే కార్డులు జారీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈరోజు (సోమవారం) సీఎం రేవంత్ రెడ్డి సివిల్స్ సప్లైస్ శాఖపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సివిల్ సప్లైస్‌కు సంబంధించిన ఉన్నతాధికారులతో పాటు ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో కీలకమైన ఆదేశాలు జారీ చేశారు సీఎం. వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుకు అవసరసమైన ఏర్పాట్లను వెంటనే చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో త్వరితగతిన ఈ ప్రక్రియను ప్రారంభించాలన్నారు. అందులో ప్రధానంగా ఉమ్మడి ఏడు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల కోడ్ లేదు. ఈ మూడు జిల్లాల్లో వెంటనే రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆదేశించారు. దీంతో అందుకు సంబంధించిన ఏర్పాట్లలో అధికారులు నిమఘ్నమై ఉన్నారు. గత జనవరి 26నే ప్రతిష్టాత్మకమై నాలుగు పథకాలను ప్రారంభించింది సర్కార్. అందులో రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిర ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు శ్రీకారం చుట్టింది. అందుకోసం గ్రామాల వారీగా ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు తీసుకున్నారు. జాబితాలను సిద్ధం చేయగా.. ఈలోపే జనవరి 29 ఎన్నికల షెడ్యూల్ వచ్చింది. రెండు టీచర్, ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు షెడ్యూల్ వచ్చింది. దీంతో రాష్ట్రంలోని ఏడు ఉమ్మడి జిల్లాలకు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. ఈ క్రమంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియకు బ్రేక్ పడినట్లైంది. అయితే కోడ్ లేని మూడు జిల్లాలో రేషన్ కార్డులను జారీ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేసింది. దీంతో రేషన్ కార్డులు ఇచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇప్పటికే గ్రామాల వారీగా జాబితాలు సిద్ధం అయ్యాయి. ఇది నిరంతర ప్రక్రియ అని ప్రభుత్వం పెద్దలు చెబుతున్నారు. ఎన్నికల కోడ్‌తో రేషన్ కార్డుల జారీ నిలిచిపోవడంతో ప్రజలు మళ్లీ మళ్లీ దరఖాస్తులు చేసుకుంటున్న పరిస్థితి. దీనిపై కూడా ఈరోజు సమీక్షలో మాట్లాడిన సీఎం.. ప్రజలు మళ్లీ దరఖాస్తులు చేసుకోకుండా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మొత్తానికి కోడ్ అమలులోనే మూడు జిల్లాలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ మొదలుకానుంది

# సీఎం రేవంత్ రెడ్డి టీ20 ఆడేది డబ్బు సంచుల కోసమే: ఎమ్మెల్యే హరీశ్ రావు

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఇవాళ (సోమవారం) రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. అన్నీ జిల్లాల్లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల వద్ద కేసీఆర్‌కు పాలాభిషేకం చేస్తూ అభిమానాన్ని తెలియజేస్తున్నారు. టపాసులు కాలుస్తూ, స్వీట్లు తినిపించుకుంటూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అగ్రనేతలు సైతం కేసీఆర్‌కు పుట్టినరోజు విషెస్ చెబుతున్నారు. పుణ్య క్షేత్రాలకు వెళ్లి కేసీఆర్ పేరు మీద పూజలు చేయిస్తున్నారు. కాగా, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు కూడా కేసీఆర్‌కు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ భవన్ వద్ద నిర్వహించిన సమావేశంలో మీడియాతో హరీశ్ రావు మట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. "బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అంటే ఒక భావోద్వేగం. పదవుల కోసం తెలంగాణ ఉద్యమం చేస్తున్నారని నాటి నాయకులు కేసీఆర్‌ను విమర్శించారు. టీడీపీ నుంచి వచ్చిన మూడు పదవులకూ రాజీనామా చేసి ప్రొఫెసర్ జయశంకర్‌తో కలిసి ఆయన నడిచారు. కేసీఆర్‌ను వ్యక్తిత్వ హననం చేయాలని చూశారు.

# ఆకుల సతీశ్‌కు బెదిరింపులు

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 17:(నవ భూమి ప్రతినిధి)** మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధాన అనుచరుడి రౌడీయిజం ప్రభుత్వ భూమి కబ్జా చేసారని ఫిర్యాదు చేసిన ఆకుల సతీష్ ను చంపేస్తామని ఫోన్ లో వార్నింగ్ ఇస్తున్న కుత్బుల్లాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్ యాదవ్ సోదరుడు మహేష్ యాదవ్ జేక్ శేఖర్ యాదవ్, సోదరుడు మహేశ్ యాదవ్ బాచ్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆకులు సతీష్ తెలిపారు.



# డోర్నకల్ ఎమ్మెల్యేపై కేసు నమోదు

**హైదరాబాద్–నవభూమి:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఓ భూమి వివాదంలో మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్‌నాయక్‌పై కేసు నమోదైంది. రాంచందర్‌నాయక్ సూర్యాపేటలో వైద్యుడిగా ఉన్న సమయంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్డులో సర్వే నెం.356లో 1000 గజాల స్థలాన్ని 2010 సంవత్సరంలో కొనుగోలు చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన గుండపనేని లక్ష్మీనర్సింహారావు అదే ప్రదేశంలో సర్వే నెం.232లోని 50 గుంటల స్థలం కొనుగోలు చేశాడు. ఈ సర్వే నెం.232, 356లోని భూమి విషయంలో రామచందర్‌నాయక్, లక్ష్మీనరసింహారావుల మధ్య 2015 నుంచి వివాదం నెలకొంది. రాంచందర్‌నాయక్ 1000 గజాలు తనదేనని అంటుండగా.. లక్ష్మీనరసింహారావు మాత్రం ఈ స్థలం మొత్తం తనదేనని, విక్రేత డాక్యుమెంట్లు సైతం రద్దు చేయించానని వాదిస్తున్నారు. కాగా సూర్యాపేటలోని 356 సర్వేనెంబర్‌లో ఉన్న 1000 గజాల స్థలాన్ని విక్రయించేందుకు ఈ ఏడాది జనవరి 8వ తేదీన రాంచందర్‌నాయక్ స్థలాన్ని చదును చేయిస్తున్న క్రమంలో సూర్యాపేటకు చెందిన కొంతమంది అడ్డుకున్నారు.

# ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల

## ❑ రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని సీఎం ఎ.రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 17, నవభూమి ప్రతినిధి–** ఎండలు పెరిగిన కొద్దీ తలెత్తే గడ్డు పరిస్థితులను ముందస్తు అంచనా వేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాబోయే మూడు నెలలు అప్రమత్తంగా ఉండాలని నీటి పారుదల శాఖ ఉన్నత అధికారులను అప్రమత్తం చేశారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను పరిశీలించాలని, వాటికి అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు. రైతులు ఇబ్బంది పడకుండా, పంటలు ఎండిపోకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, పంటలకు సాగు నీటి విడుదలపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్? రెడ్డి సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్, ఎస్సారెస్పీతో పాటు ప్రధాన ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, నీటి వినియోగం వివరాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు నీటికి తాగునీటికి ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు తాగు నీరు. విద్యుత్తు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని సీఎం అన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తాగు నీరు, సాగునీటిని అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం ఆదేశించారు. వెంటనే సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకొని జిల్లాల వారిగా ప్రణాళికలు తయారు చేసుకోవాలని చెప్పారు. నాగార్జున సాగర్, ఎస్సారెస్పీ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టు పంటలు, నీటి విడుదల పై ఆయా జిల్లాల కలెక్టర్లు సంబంధిత ఇరిగేషన్ ఇంజనీర్ల తో వెంటనే సమీక్ష లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రాజెక్టులు, కాల్వలు, ఆయకట్టులో పంటలు, నీటి విడుదల తీరును కలెక్టర్ల స్వయంగా పరిశీలించాలని సూచించారు. నిర్ణీత ఎజెండాను ఖరారు చేసుకొని అన్ని జిల్లాల కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రి సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ నుంచి కృష్ణజలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

నిర్ణీత కోటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు టెలిమెట్రీ విధానమే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. టెలిమెట్రీ విధానం అమలుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకు వచ్చారు.

టెలీ మెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే టెలిమెట్రీ అమలుకు అవసరమైన చర్యలు చేపట్టాలని వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని సీఎం ఇరిగేషన్ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నీటి వాటాల పంపిణీ, నీటి వాటాల వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జల సంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కంటే ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏపీ ఏకపక్షంగా నీటిని తరలించే విషయంపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.



# ఘనంగా చేగుంట హనుమాన్ దేవాలయ వార్షికోత్సవం






**చేగుంట ఫిబ్రవరి 18 నవభూమి-** చేగుంట చేగుంట మండల కేంద్రంలోని హనుమాన్ మరియు భవాని రామలింగేశ్వర స్వామి 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. సోమవారం రోజు దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా ఉదయం నుండి దేవాలయంలో వేద పండితులు వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెూమము, శివపార్వతుల కళ్యాణం, శావా ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములతో పాటు అల్పాహారం అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కూన రాములు, అయిత పరంజ్యోతి, రఘురాములు దివాకర్ దంపతులతో పాటు కూన సంతోష్, కూన సురేష్, కాసం శంకర్, వంజరి శ్రీనివాస్, గోలి మహేష్, చేతన్, సుధాకర్, మాజీ ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిసిసిబి అధ్యక్ష పదవి మరో ఆరు నెలలు పొడిగించిన రాష్ట్ర ప్రభుత్వం

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఇంకా బలోపేతం చేసి కొత్త బ్యాంకులను ఓపెన్ చేసి యూపీఐ మొబైల్ బ్యాంకింగ్ సేవలను తీసుకురావడానికి, కృషి చేస్తాం

## జిల్లా డిసిసిబి అధ్యక్షుడు మామిల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి



**వీపనగండ్ల ఫిబ్రవరి 18 నవభూమి-** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా డిసిసిబి అధ్యక్షులు మామిల్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,,, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ మరియు సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ మల్లు రవి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి కి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా 12 మంది శాసనసభ్యులు, డిసిసిబి మహబూబ్ నగర్ పక్షాన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ అధ్యక్షుల తరపున వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి కాలాన్ని నేను ప్రమాణ స్వీకారం చేసి ఆరు నెలలు పూర్తి అయిన సందర్భంలో మరో ఆరు నెలలు పొడిగించి రైతులకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఇంకా బలోపేతం చేసి కొత్త బ్యాంకులను ఓపెన్ చేసి యూపీఐ మొబైల్ బ్యాంకింగ్ సేవలను తీసుకురావడానికి మరియు బ్యాంకు టర్నోవర్ 2000 కోట్ల రూపాయలకు వరకు తీసుకెళ్లడానికి భవిష్యత్తులో ఇంకా కొత్త పాలసీలను ప్రవేశపెట్టి రైతులకు మరింత బలోపేతం చేయడానికి అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.






# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

# ఘనంగా నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు

- మాజీ ముఖ్యమంత్రివర్యులు చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు పంచిన టిఆర్ఎస్ నాయకులు





**చేగుంట ఫిబ్రవరి 18 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌరవ శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజును జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన కేసిఆర్ కు నిండు నూరేళ్ల ఆయుషు ఆ దేవుడు ఇవ్వాలని కోరుకుంటున్నాం అదేవిధంగా తెలంగాణ ప్రజల ఆవేదనను ప్రజలకు అద్దం పట్టే విధంగా చెప్పే విధంగా ఉంటుందని రాబోయే రోజుల్లో కేసీఆర్ను ముఖ్యమంత్రి చేసుకోవడం కోసం అహర్నిశలు కష్టపడి టిఆర్ఎస్ చేసే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు తీసుకువెళ్లే విధంగా చూడాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి ఎర్ర యాదగిరి సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు మంచి కట్ల శ్రీనివాస్ యూత్ అధ్యక్షులు అన్నం రవి డిష్ రాజు భక్తి రమేష్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కుర్ర లక్ష్మీనారాయణ ఎంపీటీసీ రమేష్ వడ్డేపల్లి నరసింహులు బక్క దశరథ సందుగురవి మహమ్మద్ అలీ ఆరిఫ్ రాజు టిఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహస్వామి బండ్ల ఊరేగింపు కార్యక్రమం

# పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**చేగుంట ఫిబ్రవరి 18 నవభూమి-** చేగుంట మండలంలోని బి కొండాపూర్ గ్రామంలో సింగరాయణి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి 65 వార్షికోత్సవ వేడుకల్లో నాలుగవ రోజులో భాగంగా ఎడ్ల బండ్ల ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు మూడు గ్రామాల సరిహద్దు లో సింగరాయణి గుట్ట శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభుగా వెలిసిన సందర్భంగా మూడు గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఐదు రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో రోజుకో విధంగా కొలుచుకుంటూ నాలుగవ రోజు భాగంగా బండ్ల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు చేగుంట మండల ప్రజలతో పాటు కాకుండా చుట్టుపక్కల గ్రామాల మండల ప్రజలు స్వామివారిని అధిక సంఖ్యలో పాల్గొని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటూ ఉన్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించి వారికి శాలువాతో సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి టిఆర్ఎస్ చేగుంట మండల పార్టీ అధ్యక్షులు నారాయణరెడ్డి బి కొండాపూర్ తాజా మాజీ సర్పంచ్ బాల్ నర్స్ తాజా మాజీ ఎంపీటీసీ నవీన్ మండల టిఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొ నారు

# వర్సటైల్ హైస్కూల్‌లో ఇంటర్నల్ మార్క్స్ మానిటరింగ్ టీమ్ పర్యవేక్షణ

**మహబూబాబాద్ ఫిబ్రవరి 17 నవభూమి:** వర్సటైల్ హైస్కూల్‌లో ఇంటర్నల్ మార్క్స్ మానిటరింగ్ టీమ్ పర్యవేక్షణ జరిగింది. ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు పూజారి వీరయ్య, సైదులు రెడ్డి, సతీష్ పాల్గొన్నారు. విద్యార్థులకు న్యాయమైన మార్కులు కేటాయించడాన్ని నిర్ధారించేందుకు వారు సమగ్రంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పూజారి వీరయ్య మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభకు అనుగుణంగా మార్కులు కేటాయించబడుతున్నాయా లేదా అన్న దాన్ని తగిన రీతిలో పరిశీలిస్తున్నాం. ఈ ప్రక్రియ పారదర్శకంగా ఉండేలా చూసే బాధ్యత మాకు ఉంది అని తెలిపారు. సైదులు రెడ్డి మాట్లాడుతూ, పరీక్షా విధానం, మూల్యాంకనం విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, ఎలాంటి పొరపాట్లు లేకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. సతీష్ మాట్లాడుతూ, ఇంటర్నల్ మార్క్స్ విధానం విద్యార్థుల భవిష్యత్తుకు కీలకం. అందుకే నిష్పక్షపాతంగా మూల్యాంకనం జరుగుతుందనే నమ్మకాన్ని అందించేందుకు మేము కృషి చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ ఖాలీద్ పాషా మాట్లాడుతూ, మానిటరింగ్ టీమ్ సమగ్రంగా తనిఖీలు చేపట్టడం అభినందనీయం. ఈ విధానం ద్వారా



పాఠశాలలో నాణ్యమైన మూల్యాంకనం అమలు కావడమే కాకుండా, విద్యార్థులకు న్యాయమైన మార్కులు లభించేలా చేస్తుందని తెలిపారు. ఈ పర్యవేక్షణ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన పెంచేలా, నిష్పక్షపాత మూల్యాంకనానికి దోహదపడేలా ఉపయోగపడుతుందని పాఠశాల అధికారులు అభిప్రాయపడ్డారు.

## కల్వరాల గ్రామ పరిధిలో కేఎల్ఐ,భీమా కెనాల్‌లో పెరిగిన జమ్మును తొలగించండి

**ఎస్ఈకి వినతి పత్రం అందజేసిన పర్యటకశాఖ అధికారి కల్వరాల నరసింహ**




**వీపనగండ్ల ఫిబ్రవరి 18 నవభూమి-** వీపనగండ్ల మండల కల్వరాల గ్రామ పరిధిలోని.కే ఎల్ ఐ ,భీమా కెనాల్ లలో జమ్మూ పెరగడం వలన రైతులకు సాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నాయని వెంటనే కాలువలో పూడిక తీత పనులు చేయాలని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్ట్ ఎస్ ఇ కి నాగర్ కర్నూలు జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ వినతిపత్రం అందజేశారు.త్వరలోనే సంబంధిత కాంట్రాక్టర్ తో మాట్లాడి దీనిపై పరిష్కారిస్తానని నీటి పారుదల శాఖ ఎస్ ఈ అన్నారు.

## మండల కేంద్రంలో ఘనంగా

# మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు







**వీపనగండ్ల ఫిబ్రవరి 18 నవభూమి-** తెలంగాణ రాష్ట్ర సాధకుడు,రాష్ట్ర జాతిపిత,రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను వీపనగండ్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ గౌడ్,బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముంత మల్లయ్య మాట్లాడుతూ,,, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో నాయకుల సమక్షంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణ త్యాగానికి సిద్ధపడి రాష్ట్రం సాధించుకున్నామని అన్నారు. అలాగే తెలంగాణ ప్రజలు కన్న కలలు సాకారం కావాలంటే రాబోవు రోజుల్లో కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని ఈ సందర్భంగా అన్నారు.భగవంతుడి ఆశీర్వాదంతో నిండు నూరేళ్లు చల్లగా, ఆయురోగ్యాలతో ఉండాలని టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాజీ అధ్యక్షుడు చాపల సాయిబాబా బీఆర్ఎస్ సీనియర్ మండల నాయకులు ఎత్తం బాలస్వామి, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు ముంత శివ, వేణుమాధవ్ రెడ్డి, రాజు రెడ్డి,వేటూరి కురుమయ్య, సాకలి కృష్ణయ్య,అయ్యన్న, మీసాల రాము, నరేందర్, శేఖర్, జే కృష్ణయ్య, ఆయా గ్రామాల గ్రామ అధ్యక్షులు యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా

- చేవెళ్ల మండలంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం
- మండలంలో అనకొండల్లా మారిన భూ బకాసురులు
- ఖాళీ స్థలం కనిపిస్తే పాగ వేస్తున్న కబ్జారాయుళ్లు
- కంది నేషనల్ హైవే 164 రహదారికి ఆనుకొని కబ్జా
- కమ్మెట సర్వేనెంబర్ 270లో 2 ఎకరాల కబ్జా
- అపై ప్రభుత్వభూమిని విక్రయించేందుకు యత్నం
- జెసిబితో చదనుచేసి ప్రీకాస్ట్ వేసి భూమి ఆక్రమిత
- పరోక్షంగా అధికారుల అండదండలు ఉన్నాయనె ఆరోపణలు వినిపిస్తున్నాయి



**చేవెళ్ల , ఫిబ్రవరి 17 నవభూమి :** చేవెళ్ల మండలపరిధిలో ప్రభుత్వ ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేస్తున్నారు కొందరు భూ కబ్జారాయులు. వాగులు, కుంటలు, వంకలు ఇలా ఏది వదలకుండా అనకొండల్లా మింగేస్తున్నారు. ఈ కబ్జాల వెనుక రాజకీయ నేత, రెవెన్యూ అధికారుల అండదండలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకొని ప్రభుత్వ భూములను యథేచ్ఛగా ఆక్రమించేస్తున్నారు.

కబ్జా చేయడమే కాకుండా ఆ భూమి మాదేనంటూ దబాయిస్తున్నారు. ఇలా ప్రభుత్వ భూములను ఆక్రమించి ఏళ్లతరబడి అనుభవిస్తున్నా రెవెన్యూ అధికారయంత్రంగం కనిపెట్టకపోవడం విస్తుగొలుపుతోంది. గత కొంతకాలంగా ప్రభుత్వ భూములను గుర్తించి చర్యలు చేపడుతున్నామంటూ చెపుతున్న రెవెన్యూ అధికారులు ఆక్రమిత భూములను తేల్చకపోవడం విమర్శలకు తావిస్తోంది. పేద కుటుంబాలు 100 గజాల భూమిలో ఇల్లు నిర్మాణం చేసేందుకు సవాలక్ష కారణాలు చూపే రెవెన్యూ అధికారులు చేవెళ్ల మండలంలో వందల ఎకరాల ప్రభుత్వ భూములను, వాగులను, వంకలను ఆక్రమంచితే పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఆక్రమణదారుల వద్ద ముడుపులు పుచ్చుకొని మిన్నకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేసమయంలో ఆక్రమణదారుల్లో కొందరు ఏపార్టీ అధికారంలో ఉంటే ఆ వైపు ఉండి అధికారులపై ఒత్తిళ్లు తెస్తూ వారు తమ జోలికి రాకుండా జాగ్రత్త పడుతున్నారు. ఇలా.. చేవెళ్ల మండలంలో ప్రభుత్వ




భూముల ఆక్రమణల పర్వం జోరుగా సాగుతోంది. రూ.కోట్ల విలువ చేసే ఈ భూముల్లో పాగా వేసిన కబ్జారాయుళ్లు, కబ్జా భూములకు అక్రమ దారుల్లో పట్టాలు తెచ్చుకోవడానికి పొలిటికల్ లీడర్ల అండతో శతవిధాలా ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. కొందరు బోర్లు సైతం వేయించుకోవడం విస్తుగొలుపు తోంది. ఇంత జరుగుతున్నా రెవెన్యూ అధికారులు ఆక్రమణలవైపు కన్నెత్తి చూడకపోవడంపై అనేక ఆరోపణలకు ఆస్కారం ఇస్తోంది. ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీవారు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయడం పరిపాటైంది. ముఖ్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో కబ్జాల వ్యవహారం హద్దులు దాటిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా కబ్జాలా పర్వం యధావిధిగా కొనసాగుతుంది. చేవెళ్ల మండలం కమ్మెట రెవెన్యూ పరిధిలో సుమారు 10 కోట్ల విలువైన 2 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ భూకబ్జాపై రెవెన్యూ అధికారుల విధినిర్వాహనపై పలు అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమ్మెట గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం. 270 లో 33.18ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి కంది - ముంబై హైవే కు లింకు రోడ్డు అయినా నేషనల్ హైవే 164 రహదారికి ఆనుకుని ఉండడంతో పట్టా భూమి 8నుండి 10 కోట్ల రూపాయలు ఎకరం పలుకుతుంది. దీనితో ఈ భూమిపై భూకబ్జారాయుల కన్నుపడింది. కమ్మెట



గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి ఈ కబ్జా చేసిన భూమి పక్కన సర్వే నెంబర్ 272 లో సదరు వ్యక్తికి కొంత పట్ట భూమి ఉంది. పట్ట భూమితో పాటు కబ్జా చేసిన సుమారు 2ఎకరాలకు ప్రీకాస్ట్ వేసి ఆక్రమించాడు. కొంతకాలం క్రితం తన పట్ట భూమిని విక్రయించాడు. అదే సమయంలో కబ్జా చేసిన ఈ ప్రభుత్వ భూమిని అమ్మే ప్రయత్నంలో భాగంగా శతవిధాల ప్రయత్నం చేశాడు. ఈ భూమి ప్రభుత్వ భూమీ అని గుర్తించిన వారు కొనడానికి ఎవరు ముందుకు రాకపోవటంతో చేసేది లేక రెండు రోజులుగా ఆ భూమిని చదును చేసే పనిలో పడ్డాడు. సదరు భూమి చుట్టూ భారీగా సిమెంట్ పలకలతో కంచె అమర్చారు. సుమారు రూ. 10 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి చుట్టూ పకడ్బందీగా ఫెన్సింగ్ వేసినా అధికారులు సకాలంలో నివారణా చర్యలు చేపట్టకపోవడం విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. దీని వెనుక కమ్మెట గ్రామానికి చెందిన ఓ రాజకీయ నాయకుడి పాత్ర ఉన్నట్లు తెలుస్తోంది. భూమి వారికే చెందినదంటూ దగ్గర ఉండి మరీ ఫెన్సింగ్ వేయించినట్లు సమాచారం. కంచె చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములను రక్షించాల్సిన రెవెన్యూ అధికారులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై తెలిసి తెలియనట్టు వ్యవహరిస్తున్న తీరు విస్మయానికి గురిచేస్తోంది.